


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

# సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

- దేనిని నీవు ' **మాయ** ' అని అంటున్నావో,
  అది సాక్ష్యాత్తు ' **బ్రహ్మమే** ' అని తెలుసుకునే వరకు
  నీ ఆధ్యాత్మిక సాధన **పరిసమాప్తం కాదు.**

- నువ్వెవరో తెలిపి , ఏం చేయాలో నేర్పి .,
  చివరిదాకా నీ చెయ్యి పట్టుకుని నడిపించేదే ' **ధ్యానం** '.

- అగ్గిపెట్ట ఒకచోట అగ్గిపుల్ల ఒకచోట ఉంటే అగ్గి ఎలా పుడుతుంది?
  సద్గురు ఒకచోట శిష్యుడు ఒకచోట ఉంటే(మానసికంగా)
  **'ఆధ్యాత్మిక సత్యాలు'** ఎలా వస్తాయి?

- సమత్వం అంటే ... బేధాలు తొలగడం కాదు;
  భేదాలకు వెనకున్న ' అభేదాన్ని ' గుర్తించడం.

- దేవుణ్ణి ప్రత్యక్షం చేసుకోవాలన్నా తలంపు మానండి.,
  ప్రత్యక్షంగా ఉన్నదంతా దైవమే, అని తెలుసుకోండి.

- శిష్యుడు:- కాలానికి '**అంతు**' ఉన్నదా?
  గురు:- " **నేను** " అనే 'అంతు'యే కాలానికి అంతు.